## అవినీతి ఫుడ్ ఇన్స్పెక్టర్ కావ్య రెడ్డి, సహాయకుడు పుల్లారావులు అరెస్ట్.

### ఊప్స్ గోలి సోడా నిర్వాహకుల నుంచి లంచం డిమాండ్.

### వివరాలు వెల్లడించిన ఏసీబీ డీఎస్పీ వి. సుబ్బరాజు.

**ఏలూరు టౌన్, ఫిబ్రవరి 05,ప్రభాత వార్త :** కాట్లంపూడి గ్రామానికి చెందిన నంబూరి సాయి గోకుల్ స్థానికంగా ఊప్స్ గోలి సోడా కంపెనీని నిర్వహిస్తున్నారు అని అతని వద్ద కల్తీ సోడాలు అమ్ముతున్నట్లు గుర్తించామని అందుగ్గాను 25 వేలు డిమాండ్ చేసిన ఆహార భద్రతా నియంత్రణ అధికారి కావ్య రెడ్డి, సహాయకుడు పుల్లారావులు లంచం ఇవ్వవలసిందిగా ఒత్తిడి చేశారు. గోలి సోడా నిర్వాహకుడు లంచం ఇస్తున్న సమయంలో వల పన్ని పట్టుకున్నామని ఏసీబీ డి.ఎస్.పి తెలిపారు. ఫుడ్ సేఫ్టీ అధికారి కావ్య రెడ్డికి 20000 నగదు, సహాయకునికి 2000 తీసుకున్న నగదును స్వాధీన పరచుకుని ఏలూరు ఆహార భద్రత నియంత్రణ అధికారి దొండపూడి కావ్య రెడ్డిని, ఆమె సహాయకుడు పుల్లారావు లను అరెస్టు చేసామని, వారి వద్ద నుండి 22వేల రూపాయల నగదు తో పాటు కారులో ఆరు కట్టలుగా కట్టి ఉంచిన 87 వేల రూపాయలు కూడా స్వాధీనం చేసుకున్నామన్నారు. మొత్తంగా లక్ష తొమ్మిది వేల రూపాయలు వీరి వద్ద నుండి స్వాధీనం చేసుకున్నామన్నారు. వీరి ఇండ్లలో కూడా సోదాలు కొనసాగిస్తున్నామని, ఇప్పటివరకు వారి ఇండ్లలో ఏమి లభించలేదు అని ఏసిబి డిఎస్పి సుబ్బరాజు తెలిపారు.



## మొదటి ప్రాధాన్యత ఓటే నంబర్ వన్ కావాలి....

**జనసేన స్వతంత్రులతో కూటమికి సంబంధం లేదు....**
**రెండో ప్రాధాన్యత ఓటును వేయవద్దు....**
**కూటమి అభ్యర్థి అధిక మెజారిటీతో గెలవాలి...**
**నరసాపురం సభలో**
**నాయకర్.. షరీఫ్.. కొత్తపల్లి**
**ఎమ్మెల్సీ అభ్యర్థి రాజశేఖర్**
**విజయానికి కృషి....**

**ప్రభాతవార్త.... నరసాపురం**

ఈనెల 26వ తేదీన జరగబోవు ఉభయ గోదావరి జిల్లాల, ఎమ్మెల్సీ ఎన్నికలలో కూటమి అభ్యర్థిగా, పేరాబత్తుల రాజశేఖర్ ను అఖండ విజంతో గెలిపించాలని కూటమి నాయకులు షరీఫ్, నాయకర్, సుబ్బారాయుడు తదితరులు పిలుపునిచ్చారు. ఉభయగోదావరి జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి,బుధవారం నర్సాపురం నియోజకవర్గం టిడిపి కార్యాలయంలో, టిడిపి ఇంచార్జ్ పొత్తూరి రామరాజు అధ్యక్షతన, జరిగిన, నర్సాపురం నియోజకవర్గం కూటమి పార్టీల, విస్తృత స్థాయి సమావేశంలో, రాష్ట్ర ప్రభుత్వ విప్ బొమ్మిడి నాయకర్ , రాష్ట్ర మైనారిటీ సలహాదారు ఎం.ఎ. షరీఫ్, రాష్ట్ర కాపు సంక్షేమ కార్పొరేషన్ చైర్మన్ కొత్తపల్లి సుబ్బారాయుడు,ఎన్నికల అబ్జర్వర్ గుత్తుల సాయి, సూర్యనారాయణ రాజు, జనసేనపార్టీ రాష్ట్ర కార్యదర్శి చాగంటి మురళి కృష్ణ బిజెపి నాయకులు పులపర్తి వెంకటేశ్వరరావులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కూటమి నాయకులు మాట్లాడుతూ, ఎమ్మెల్సీ అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖర్ ను గెలిపించాలని ముక్త కంఠంతో పిలుపునిచ్చారు.

**ఎమ్మెల్యే నాయకర్...**

గత ప్రభుత్వం వై సి పి పాలనలో రాష్ట్ర అభివృద్ధికి దూరంగా నిలిచిందని, ఈరోజు క్షిణించిన రాష్ట్ర ఆర్థిక పరిస్థితికి వై సి పి ప్రభుత్వం కారణమని అన్నారు. ఇటీవల జరిగిన సార్వత్రిక ఎన్నికలలో ఇచ్చిన హామీలను కూటమి ప్రభుత్వం నెరవేస్తుందని తెలిపారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే, సామాజిక భద్రత పింఛన్లను పెంచి, ప్రతినెలా ఒకటో తేదీన అందిస్తున్నామని, త్వరలోనే మెగా డి ఎస్సీ చేపట్టి, రాష్ట్రంలో కొత్త ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేస్తామని ఈ సందర్భంగా అన్నారు. ప్రధానంగా ఆర్. &బి మరియు జెడ్పి రహదారుల బి టి మరియు సిమెంట్ రోడ్లు నిర్మాణం చేపట్టడమే కాకుండా, కొన్ని రహదారులకు గుంతలను పూడ్చి ప్రజల ఇబ్బందులను తొలగించారని అన్నారు.కూటమి ప్రభుత్వం కేంద్రం సహాయంతో సంపదను సృష్టించి, రాష్ట ప్రజలకు పంచడమే లక్ష్యమని అన్నారు. త్వరలోనే అమ్మకు వందనం పథకాన్ని చెపడతామని తెలిపారు.విశాఖ ఉక్కు కర్మాగారానికి 11,400కోట్లు, పోలవరానికి నిధులు, విశాఖ రైల్వే జోన్ కు నిధులు ఇచ్చిన ప్రధాని మోడీకి ప్రత్యేకంగా ధన్యవాదములు తెలిపారు. కొంతమంది జనసేన నాయకులు ఎమ్మెల్సీ ఎన్నికల్లో స్వతంత్రులుగా పోటీ చేస్తున్నారని వారికి కూటమికి ఎట్టి సంబంధం లేదన్నారు. అలాంటి వారిని ఎట్టి పరిస్థితుల్లోనూ బలపరచరాదని కోరారు.

**ఎం ఏ షరీఫ్ .**

షరీఫ్ మాట్లాడుతూ ఏడు నెలల కాలంలో సాధించిన అభివృద్ధిని వివరించారు. వైసిపి అధికారంలో ఉండగానే చివరిలో జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల్లో పులివెందుల నియోజకవర్గం సహా ఎమ్మెల్సీ అభ్యర్థులు ఓటమి చవి చూశారని స్పష్టం చేశారు. 30 మంది ఓటర్లకు ఒక కన్వీనర్ నియమించినందున అభివృద్ధి పనులను వివరిస్తూ ప్రతి ఒక్క ఓటును వేయించాలని సూచించారు. పెన్షన్ నాలుగు వేలకు పెంచి ప్రభుత్వ జీతంల అందజేస్తున్న ఘనత కూటమికే దక్కింది అన్నారు. కొనఊపిరితో ఉన్న రోడ్లకు మోక్షం కల్పించారని 48 గంటల్లో ధాన్యం రైతులకు డబ్బు వేసిన ఘనత ఈ ప్రభుత్వానికి అని అన్నారు. మొదటి ప్రాధాన్యత ఓటుని ఇచ్చి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు.

**కొత్తపల్లి సుబ్బారాయుడు**

రాష్ట్ర కాపు కార్పొరేషన్ చైర్మన్ కొత్తపల్లి సుబ్బారాయుడు నా పరా అనే బేధం లేకుండా ప్రతి ఓటర్లు కూడా కూటమి బలపరిచిన రాజశేఖర్కు మొదటి ప్రాధాన్యత ఓటు ఇవ్వాలని అసలు రెండో ప్రాధాన్యత జోలికి వెళ్లవద్దని సూచించారు. ఓటమి ఎమ్మెల్సీ అభ్యర్థి ద్వారా అభివృద్ధి పనులకు అవకాశం ఎంతో ఉంటుందని ఎంతవరకు ఈ ప్రభుత్వం సాధించిన ప్రగతిని కూడా వివరించాలన్నారు. పరిశ్రమల స్థాపన టీచర్ల నియామకం తదితర అభివృద్ధి పనులు ప్రచారంలో కీలకంగా నిలవాలని తెలిపారు. టిడిపి నాయకులు ఈ రామరాజు సభకు అధ్యక్షత వహించారు.

ఈ సమావేశంలో జిల్లా మత్స్యకార సహకార సంఘాల జిల్లా అధ్యక్షులు మైల వసంతరావు, పశ్చిమగోదావరి జిల్లా డెల్టా ప్రాజెక్ట్ కమిటీ ఉపాధ్యక్షులు గుబ్బల మార్రాజు, టిడిపి, జనసేన పట్టణ అధ్యక్షులు జక్కం శ్రీమన్నారాయణ, కోటిపల్లి వెంకటేశ్వరరావు, నర్సాపురం మండలం అధ్యక్షులు వాతాడి ఉమ, ఆకన చంద్రశేఖర్, మొగల్తూరు మండలం అధ్యక్షులు గుబ్బల నాగరాజు సంకు భాస్కర నాయుడు పాలూరి ప్రసాద్ మరియు కౌన్సిలర్ లు, సర్పంచ్ లు, టిడిపి, జనసేన, బిజెపి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

**బండారు వర్గం డుమ్మా**

కీలకమైన ఈ సమావేశానికి కూడా ఎప్పటిలా మాజీ ఎమ్మెల్యే బండారు మాధవ నాయుడు ఆయన వర్గీయులు హాజరు కాలేదు. ఆయనకు త్వరలో ఏదో పదవి రాగలదని చర్చ జరుగుతుండగా అత్యంత ప్రాధాన్యత గల ఈ సమావేశానికి కూడా మాధవ నాయుడు డుమ్మా కొట్టడం చర్చినియాంశమైంది.







## 19ఏళ్ళ లోపు పిల్లలకు నులిపురుగు నివారణ మాత్రలు ఇవ్వాలి :కలెక్టర్ నాగరాణి

**భీమవరం ఫిబ్రవరి 5 ప్రభాతవార్త :** ఒకటి నుండి19 ఏళ్ల లోపు పిల్లలు అందరకి నులిపురుగుల నివారణ మాత్రలను తప్పక ఇప్పించేలా సంబంధిత శాఖలు సమన్వయంతో కృషి చేయాలని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి ఆదేశించారు. బుధవారం స్థానిక కలెక్టరేట్ వశిష్ట సమావేశ మందిరం నందు జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి “ఫిబ్రవరి 10న నిర్వహించే జాతీయ నులిపురుగుల దినోత్సవంపై” వివిధ శాఖల అధికారులతో కన్వర్జెన్సీ సమావేశాన్ని నిర్వహించి తగు ఆదేశాలను జారీచేశారు. జిల్లాలోని ఒక సంవత్సరం నుండి 19 సంవత్సరాల లోపు వయసు కలిగిన పిల్లలలో నులిపురుగుల నివారణకు ఫిబ్రవరి 10న ఆల్బెండజోల్ మాత్రలను అన్ని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, అంగన్వాడి, కళాశాలల విద్యార్థులకు, బడి బయట ఉన్న పిల్లలకు కూడా ఇప్పించేందుకు కార్యాచరణ రూపొందించి అమలు చేయాలని ఆదేశించారు. బాలబాలికలలో రక్తహీనతకు ప్రధానంగా జీర్ణవ్యవస్థలో చేరిన నులి పురుగులు కారణమౌతున్నాయని, వీటిని అరికట్టేందుకు ఏటా జాతీయ నులిపురుగుల నివారణ దినాన్ని ఉద్యమ స్థాయిలో నిర్వహించడం జరుగుతోందన్నారు. ఈ సంవత్సరం ఈ కార్యక్రమాన్ని ఈ నెల 10న జిల్లా వ్యాప్తంగా విస్తృత స్థాయిలో నిర్వహించేందుకు వివిధ శాఖల సమన్వయంతో అన్ని ఏర్పాట్లు సమగ్రంగా చేపట్టాలని అధికారులను ఆదేశించడం జరిగింది అన్నారు. జిల్లాలో 1 నుండి 19 వయస్సు కలిగిన పిల్లలు అంగన్వాడి సెంటర్లు 1,617, అన్ని యాజమాన్యాల క్రింద నడపబడుచున్న పాఠశాలలు 1,894, సాంకేతిక విద్యాసంస్థలు, జూనియర్, డిగ్రీ కళాశాలలు 165, అంగన్వాడిలో చేరని, బడి బయట బాలలు 1,309 మొత్తం సుమారు 3,61, 272 మంది బాలబాలికలందరికీ ఈ నెల 10న నిర్దేశిత మోతాదు ప్రకారం ఆల్బెండజోల్ మాత్రలు తప్పని సరిగా ఇప్పించేందుకు తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ వహించడంతోపాటు, ప్రధానోపాధ్యాలు, ప్రిన్సిపాళ్లు, వార్డెన్లను ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ఇందుకు అవసరమైన మాత్రల నిల్వలను మున్సిపల్ కమీషనర్లు, ఎంపిడిఓల ద్వారా తమ పరిధిలోని అంగన్ వాడీ కేంద్రాలు, విద్యా సంస్థలకు సరఫరా చేయాలని వైద్య ఆరోగ్య అధికారులను ఆదేశించారు. ఈ మాత్రలను రెండేళ్ల లోపు పిల్లలకు అర టాబ్లెట్, 2 నుండి 19 ఏళ్ల లోపు పిల్లలకు పూర్తి టాబ్లెట్ ను, ఏదేని ఆహారం స్వీకరించిన తర్వాత శుభ్రమైన త్రాగునీటితో వేసేలా ఉపాధ్యాయులు, ఆశావర్కరులు, ఎఎన్ఎంలు, పారామెడికల్ సిబ్బందికి సమగ్ర అవగాహన కల్పించాలని సూచించారు. ఈ సమావేశంలో రాష్ట్రీయ బాల



సురక్ష కోఆర్డినేటర్ డాక్టర్ బి.భావన, డిసిహెచ్ఎస్ పి.సూర్యనారాయణ, డా.ఎన్టీఆర్ వైద్య సేవ జిల్లా కోఆర్డినేటర్ డా.ఎస్.కీర్తి కిరణ్, నరసాపురం డిప్యూటీ డి ఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ స్వరూప్, డిఇఓ ఇ.నారాయణ, ఐ సి డి ఎస్ పిడి బి.సుజాత రాణి, జిల్లా గ్రామ వార్డు సచివాలయాల అధికారి వై.దోసిరెడ్డి, ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ సూపరింటెండెంట్ ఏ.అనంతలక్ష్మి, పిహెచ్సిల వైద్యులు, వైద్య శాఖ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## బస్టాండ్లు రైల్వే స్టేషన్ అన్ని ముఖ్యమైన ప్రాంతాలలో గస్తీలు

**ఏలూరు క్రైం, ఫిబ్రవరి 05,ప్రభాత వార్త :** బాలికలు, మహిళలు, వృద్ధుల రక్షణ కొరకు ఏలూరు జిల్లా ఎస్పీ ప్రతాప్ శివ కిషోర్ జిల్లాలో ఏర్పాటు చేసిన వాట్స్ అప్ నెంబర్ 9550351100 గురించి అభయ మహిళా రక్షక దళ సభ్యులు ప్రజలకు వివరించారు. వివిధ ప్రాంతాలలో సైబర్ నేరాల నివారణ కొరకు జాబు ఫ్రాడ్స్, లోన్ ఫ్రాడ్స్, ఏపీకే యాప్‌ల ద్వారా జరిగే మోసాల గురించి ప్రజలకు, విద్యార్థినీ, విద్యార్థులకు దృశ్య రూపంలో అభయ రక్షక మహిళా దళ సభ్యులు అవగాహనను కల్పించారు. సోషల్ మీడియా ద్వారా వెలువడే ముప్పులపై అవగాహన కల్పించారు అపరిచిత వ్యక్తులు పంపే లింకులు లేదా మెసేజ్‌లు ఓపెన్ చేయకూడదని సూచించారు. అత్యవసర సహాయం కొరకు టోల్‌ఫ్రీ నెంబర్ డయల్ 112 సేవల గురించి వివరించారు. ఎమర్జెన్సీ సమయాల్లో పోలీస్ సాయాన్ని ఎంత త్వరగా అందించగలమో వివరించారు. బాల్య వివాహాలు చేసేవారిపై తక్షణ చర్యలు తీసుకోవడం కోసం 1098 నంబర్‌కు ఫిర్యాదు చేయాలని సూచించారు. సైబర్ నేరాలకు గురైనవారు 1930 నంబర్ ద్వారా ఫిర్యాదు చేస్తే తక్షణ సహాయం అందుతుందని వివరించారు. ఈ ప్రచార కార్యక్రమం ద్వారా సురక్షిత సమాజ నిర్మాణానికి అవసరమైన సమాచారాన్ని ప్రజలకు అభయ రక్షక దళ సభ్యులు విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు.



## 29 కార్మిక చట్టాలను అమలు చేయాలని కేంద్ర ప్రభుత్వంపై సిఐటియు ధర్నా

**మొగల్తూరు. ఫిబ్రవరి 5. ప్రభాతవార** . బుధవారం. మొగల్తూరు మండలం మొగల్తూరు గ్రామం లో స్వతంత్రం ముందు నుంచి కార్మిక వర్గం పోరాడి సాధించుకునే 29 కార్మిక చట్టాలను కేంద్ర ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు తెలగం శెట్టి సత్యనారాయణ డిమాండ్ చేశారు మండల కేంద్రం మొగల్తూరులోని గాంధీ బొమ్మ సెంటర్లో ఉద్యోగ కార్మికులు చేపట్టిన నిరసన ప్రదర్శనలో ఆయన పాల్గొని మాట్లాడారు ఉద్యోగ కార్మికులకు అన్యాయం జరిగేలా కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన నాలుగు లేబర్ కోడ్ లను వెంటనే రద్దు చేయాలని అన్నారు ఉద్యోగ కార్మికులకు కనీస వేతనం అందించాలని డిమాండ్ చేశారు కార్మిక వర్గానికి వ్యతిరేకంగా ప్రభుత్వ విధానాలు అమలు చేస్తే తిరుగుబాట్లు తప్పవని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో నాయకులు ఒడుగు శ్రీను. ఎడ్ల చిట్టిబాబు. ఆదూరి సాంబమూర్తి. అడ్డాల ఏడుకొండలు. చిలకలపూడి నాగేశ్వరరావు. జి పెద్దింట్లు. రాజీ తదితరులు పాల్గొన్నారు




## ఛాంబర్స్ కళాశాలలో కెరీర్ గైడెన్స్ పై అవగాహన సదస్సు

**పాలకొల్లు ప్రభాతవార్త:** స్థానిక బి ఆర్ ఆర్ & జి కె ఆర్ డిగ్రీ మరియు పీజీ కళాశాలలో కెరియర్ గైడెన్స్ మరియు ప్లేస్మెంట్ పై ఫైనల్ ఇయర్ చదువుతున్న విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించడం జరిగినది. ఈ అవగాహన సదస్సుకు ముఖ్యఅతిథిగా ప్రొఫెసర్ బి. జగన్మోహన్ రెడ్డి, ఆదికవి నన్నయ యూనివర్సిటీ, రాజమహేంద్రవరం నుండి విచ్చేశారు వారు మాట్లాడుతూ ఈ రోజుల్లో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ బాగా అభివృద్ధి చెందుతుంది అని, బాగా ప్రాచుర్యం పొందిందని AI టెక్నాలజిలో మంచి నైపుణ్యతను సాధించి, మంచి భవిష్యత్తుకు పునాదులు వేసుకోవాలని అలాగే కమ్యూనికేషన్ స్కిల్స్ పై మంచి పట్టు సాధించాలని అలాగే ఈ టెక్నాలజీని మంచి కొరకు ఉపయోగించి దేశం అన్ని రంగాలలో అభివృద్ధికి తోడ్పడాలని, నైపుణ్యాభివృద్ధి ప్రాధాన్యంగా విద్య కొనసాగాలని, ప్రపంచంలో అనేక రంగాలలో ఉపాధి ఉద్యోగ అవకాశాలు పుష్కలంగా ఉన్నాయని ఈ అవకాశాన్ని అందిపుచ్చుకునేందుకు విద్యార్థులు సిద్ధంగా ఉండాలని అన్నారు.

పశ్చిమగోదావరి,ఏలూరు
వార్త

## అంగరంగ వైభవంగా

### శ్రీ శోభనాచల వ్యాఘ్ర లక్ష్మీ నరసింహ స్వామి రథోత్సవం

### రథయాత్రలో పాల్గొన్న మంత్రి కొలుసు పార్థసారధి

**ఆగిరపల్లి:జనవరి 5 : ప్రభాతవార్త :** శ్రీ శోభనాచల వ్యాఘ్ర లక్ష్మి నరసింహ స్వామి వారి రథోత్సవము మేళ తాళాలతో కోలాట భజనలతోసాగింది సాంస్కృతిక కార్యక్రమాలతో బాణాసంచా లతో అత్యంత వైభవంగా జరిగింది. పెద్దకటాయం సెంటర్లో ప్రత్యేక పూజలు నిర్వహించిన తదనంతరం రథ యాత్రను రాష్ట్ర గృహనిర్మాణ మరియు సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారధి ప్రారంభించారు. ఈ యాత్ర పెద కోటాయం సెంటర్ నుండి 4 మాడ వీధుల్లో గ్రామ పురవీధుల్లో సాగిన యాత్రకు పెద్ద ఎత్తున భక్తుల మొక్కులు తీర్చుకొంటూ స్వామికి పూజలు చేస్తూ, కొబ్బరికాయలు సమర్పిస్తూ భక్తులు తమ మొక్కులు తీర్చుకున్నారు. గ్రామ ప్రముఖ వీధులగుండా సాగిన రథయాత్ర చివరిగా బస్ స్టాండ్ సెంటర్లో గల రథశాలకు చేరుకుంది. ఉదయం 8 గంటలనుండి చివరి వరకు నిర్విరామముగా రథాన్ని లాగి భక్తులలో మంత్రి పార్థసారథి ఉత్సాహాన్ని నింపారు. శ్రీ శోభనాచల వ్యాఘ్ర లక్ష్మీ నరసింహస్వామి వారి సన్నిధిలో రథ సప్తమి వేడుకలు రంగ రంగ వైభవంగా అందరి సహకారంతో జరిగాయన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు, తహశీల్దార్ ప్రసాద్, ఆలయ కార్య నిర్వహణాధికారి సిహెచ్ సాయి, గ్రామ కార్యదర్శి ప్రసాదు, గ్రామ ప్రముఖులు మదుపల్లి గోపాల్ మాదల సత్య కుమార్ మాదల శివరాం ప్రసాద్ ఎందూరు ప్రణీత్ బెజవాడ ముత్యాలు బెజవాడ శ్రీనివాసరావు గుండుబాగుల రమేష్ పలువురు గ్రామ ప్రముఖులు , అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. ఈ రథోత్సవం ఆలయ ప్రధాన అర్చకులు వేదాంతం శేషుబాబు అర్చకులు జి రామ అనంత కృష్ణ, బాలాజీ ప్రసాద్ నిర్వహించారు. ఈ రథానికి అత్యంత అద్భుతంగా పూలు అలంకరణ చేయడం జరిగింది .



## ఉచిత మెడికల్ క్యాంపును వినియోగించుకోవాలి ఎమ్మెల్యే సొంగ రోషన్ కుమార్

**జంగారెడ్డి గూడెం ప్రభాత వార్త :** జంగారెడ్డి గూడెంలో 4వ వార్డు ఇందిరా నగర్ కాలనిలో ఈ నెల 9వ తేదీ ఆదివారం జరిగే శ్రీ అభయాంజనేయ స్వామి ఆహ్వాన కమిటీ వారు నిర్వహించే మెడికల్ క్యాంపులను పట్టణ,పరిసర ప్రాంతాల ప్రజలు ఉపయోగించుకోవాలని చింతలపూడి ఎమ్మెల్యే సొంగ రోషన్ కుమార్ పిలుపునిచ్చారు.ఎమ్మెల్యే రోషన్ కుమార్ బుధవారం వారధి ట్రస్ట్ నిర్వాహకులు, స్థానిక 4 వార్డు కౌన్సిలర్ వలవల తాతాజీ, కమిటీ సభ్యులు ఆహ్వాన పత్రిక అంద చేసి,ఆహ్వానించారు.ఆదివారం సాయి స్ఫూర్తి హాస్పటల్ యాజమన్యం వారిచే మెగా మెడికల్ క్యాంపు,డాక్టర్ కాకర్ల రామచంద్ర బాబు సౌజన్యం తో గౌతమి నేత్రాలయం(రాజమండ్రి) వారిచే ఉచిత వైద్య శిబిరం నిర్వహించి,కళ్లజోళ్లు అందచేస్తారని తెలిపారు. ఈ వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే సొంగ రోషన్ కుమార్ కోరారు. వార్షికోత్సవం వేడుకల్లో జరిగే సాంస్కృతిక కార్యక్రమాలను,అన్నదాన కార్యక్రమాన్ని విజయవతం చేయాలని కోరారు. వార్డు అభివృద్ధికి సహకరిస్తాన్నాన్న ఎమ్మెల్యే సొంగ రోషన్ కుమార్ కు కమిటీ సభ్యులందారి తరపున తాతాజీ కి అభినందలు



తెలిపారు. ఈ కార్యక్రమంలో మద్దిపాటి శ్రీను,పడవల ప్రసాద్ తదితులు పాల్గొన్నారు.

## క్లాసికల్ చెస్ రేటింగ్ ప్లేయర్ లకు సత్కారం

**జంగారెడ్డిగూడెం ప్రభాతవార్త :** జంగారెడ్డిగూడెం పట్టణంలోని దివ్యాస్ మాస్టర్స్ చెస్ అకాడమీ ప్లేయర్లు ఇటీవల వైజాగ్ లో జరిగిన క్లాసికల్ చేస్ రేటింగ్ టోర్నమెంట్లో పాల్గొని ప్రతిభ కనబరిచారు. 1648 క్లాసికల్ టెస్ట్ రేటింగ్ సాధించి మల్లంపల్లి కుషాంక్ శ్రీ విశ్వ ఇంటర్నేషనల్ క్లాసికల్ చెస్ రేటింగ్ ప్లేయర్ గా ఎంపికయ్యారు. 1406 క్లాసికల్ చెస్ రేటింగ్ సాధించి పెన్మత్స సాథిక్ వర్మ ఇంటర్నేషనల్ క్లాసికాల్ చెస్ రేటింగ్ ప్లేయర్ అయ్యారు. ఈ చెస్ అకాడమీ ప్లేయర్లు ఇరువురిని స్థానిక రోటరీ కమ్యూనిటీ హాల్ లో అభినందన కార్యక్రమం జరిగింది.అకాడమీ డైరెక్టర్ అయినపర్తి సరళ మాధవి సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఆయనపర్తి చంద్రశేఖర్ మాస్టర్ ,తల్లిదండ్రులు,చెస్ క్రీడాభిమానులు, ప్లేయర్లు పాల్గొన్నారు.



## తణుకులో ప్రచారం నిర్వహించిన మంత్రి శ్రవణ్‌కుమార్

**తణుకు, ఫిబ్రవరి 5(ప్రభాతవార్త):** కూటమి ప్రభుత్వం తరపున ఉమ్మడి పశ్చిమ, తూర్పు గోదావరి జిల్లాల పట్టబద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖర్ గెలుపు కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని తణుకు నియోజకవర్గ ఎమ్మెల్సీ ఎన్నికల ఇన్‌ఛార్జి, మంత్రి, అరకు పార్లమెంటు టిడిపి అధ్యక్షులు, రాష్ట్ర గిరిజన సహకార సంస్థ కార్పొరేషణ్ ఛైర్మన్ కిడారి శ్రవణ్‌కుమార్ పేర్కొన్నారు. బుధవారం తణుకు ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ ఆదేశాల మేరకు తణుకు పార్టీ కార్యాలయంలో నిర్వహించిన నాయకుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. అనంతరం 22వ వార్డులోని గ్రాడ్యుయేట్స్ ఇంటింటికీ తిరిగి ఎమ్మెల్సీ ఓట్లు అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు మంత్రిరావు



వెంకటరత్నం, బసవా రామకృష్ణ, తాతపూడి మారుతీరావు, కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆచంట మండల బిజెపి అధ్యక్షుడుగా నేదునూరి నియామకం

**పెనుమంట్ర, ఫిబ్రవరి-05, ప్రభాతవార్త:** ఆచంట మండల భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులుగా నేదునూరి శ్రీనుబాబు నియామకం అయ్యారు. బిజెపి మండల కార్యకర్తల సమావేశం స్థానిక రామేశ్వర స్వామి సత్రంలో బుధవారం మండల అధ్యక్షులు ముచ్చర్ల నాగసుబ్బారావు అధ్యక్షతన జరిగింది. ముఖ్య అతిథిగా జిల్లా రిటర్నింగ్ అధికారి మానేపల్లి అయ్యాజీ వేమా, జిల్లా అధ్యక్షురాలు అయినంపూడి శ్రీదేవి హాజరు అయ్యారు. ఈ సమావేశంలో బూత్ కమిటీల అధ్యక్షులు, కార్యకర్తలు పాల్గొన్నారు. కార్యకర్తలతో విస్తృత సంప్రదింపులు జరిపి యస్.సి.వర్గానికి చెందిన సీనియర్ నాయకుడు నేదునూరి శ్రీనుబాబు ను నూతన మండల అధ్యక్షుడు గా ఎన్నుకొన్నారు. ఈ సందర్భంగా నూతన మండల అధ్యక్షుడు నేదునూరి శ్రీనుబాబు మాట్లాడుతూ కార్యకర్తలు, నాయకులు తనపై ఉంచిన నమ్మకానికి ధన్యవాదాలు తెలిపారు.



తనకు సహకరించిన జిల్లా మాజీ అధ్యక్షులు నార్ని తాతాజీ, కేంద్ర మంత్రి భూపతిరాజు శ్రీనివాసవర్మకి, రాష్ట్ర ఎన్నికల అధికారి పాకా సత్యనారాయణకి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## సబ్ కలెక్టర్ సమక్షంలో పీజీ ఆర్ఎస్ విచారణ

**మొగల్తూరు. ఫిబ్రవరి 5. ప్రభాతవార్త.** బుధవారం మొగల్తూరు మండలం పేరుపాలెం నార్త్ పంచాయతి లో సబ్ కలెక్టర్ గారు పి జి ఆర్ ఎస్ ఫిర్యాదుదారులైన కడలి ఆదిలక్ష్మి అనువారు స్థలము వివాదం విచారణకు వచ్చుయున్నారు వారితో పాటుగా మొగల్తూరు మండల తాసిల్దార్ రాజ్ కిషోర్ గారు. మొగల్తూరు మండలం ఆర్ ఐ నిరంజన్ గారు. మండల సర్వేర్ ధనరాజు గారు ఈ విచారణలో పాల్గొన్నారు



## ఎల్కేజీ విద్యార్థినిని చితక బాదిన ఉపాధ్యాయుడు అరెస్టు!

### పోలీసుల అదుపులో ప్రిన్సిపల్ నాగరాజు బుధవారం పాఠశాలకు సెలవు

### సంఘటనపై విచారణ చేసిన డివై ఈవో సేమియా



నూజివీడు, (ముసునూరు) ఫిబ్రవరి05 ప్రభాతవార్త: ముసునూరు మండలం చెక్కపల్లి చైతన్య స్కూల్లో ఎల్కేజీ చదువుతున్న 4 సంవత్సరాలు బాలిక ను అమానుషంగా కొట్టిన ఉపాధ్యాయుడిని, పాఠశాల యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని విద్యార్థిని తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. విద్యార్థినీని కొట్టి గాయపరిచిన ఉపాధ్యాయుడిని పోలీసులు బుధవారం అదుపులోకి తీసుకున్నట్లు తెలిపారు. ఈ సంఘటన ఇలా ఉండగా మండల పరిధిలోని వలసపల్లి గ్రామానికి డోల మురళి కుమార్తె వైష్ణవి నీ చైతన్య స్కూలులో ఈ ఏడాది ఎల్కేజీ లో జాయిన్ చేశారు. విద్యార్థిని అల్లరి చేసిందని మంగళవారం మధ్యాహ్నం ఉపాధ్యాయుడు బాలిక వీపుపై బలంగా కొట్టడంతో పసికందు వీపు నల్లగా కవిలిపోయింది. బాలిక సాయంత్రం ఇంటికి వెళ్లి న తర్వాత తల్లికి దెబ్బ తగిలిన భాగాన్ని చూపించడంతో తల్లిదండ్రులు ఆ దెబ్బను చూసి బోరు న విలపించారు. ముక్కు పచ్చలారని తమ కుమార్తె ఏం తప్పు చేస్తే ఉపాధ్యాయుడు అంత దెబ్బ కొట్టారని ఆగ్రహం వ్యక్తం చేశారు. పాఠశాల ప్రిన్సిపాల్ నాగరాజు ను ఫోన్ ద్వారా దెబ్బ తగిలిన విషయాన్ని తల్లిదండ్రులు అడగగా పాఠశాల వద్దకు వారిని రమ్మని మంగళవారం రాత్రి సంబంధిత ఉపాధ్యాయుడు తో క్షమాపణ చెప్పించారు. అయితే బాధితులు మాత్రం క్షమాపణ ఒప్పుకోలేదు. ప్రాణాపాయ స్థితిలో ఉన్న బాలికకు క్షమాపణ సరిపోతుందా అని వారు తమ కు న్యాయం జరగలేదని ముసునూరు పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. పోలీసుల సహకారంతో నూజివీడు ఏరియా ఆసుపత్రికి తరలించారు. అక్కడి నుంచి మెరుగైన వైద్యం కోసం విజయవాడ ఆస్పత్రికి తరలించారు. ఈ నేపథ్యంలో బుధవారం పాఠశాలలో ఏమైనా గొడవలు జరుగుతాయేమోనని పాఠశాల యాజమాన్యం పాఠశాలకు సెలవు ప్రకటించింది. ఇది ఇలా ఉండగా నూజివీడు ఉపవిద్య శాఖ అధికారి ఎం. సేమియా మండల కేంద్రమైన ముసునూరుకు వచ్చి పోలీసుల అదుపులో ఉన్న పాఠశాల ప్రిన్సిపల్ నాగరాజు, బాలికను గాయపరిచిన ఉపాధ్యాయుని ముసునూరు పోలీస్ స్టేషన్ వద్ద కలిసి జరిగిన సంఘటనపై విచారణ నిర్వహించారు సంబంధిత నివేదికను ఏలూరు డి ఈ ఓ కు పంపిస్తున్నట్లు ఆయన తెలిపారు. పోలీసులు కూడా కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నట్లు పేర్కొన్నారు.

## గత పదేళ్లలో పర్యాటక, ఆధ్యాత్మిక ప్రాంతాల అభివృద్ధికి రూ.371.21 కోట్లు మంజూరు.



ఏలూరు టౌన్ , ఫిబ్రవరి 5, ప్రభాత వార్త :ఆంధ్రప్రదేశ్ లో పర్యాటక, ఆధ్యాత్మిక ప్రాంతాల అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం మంజూరు చేసిన నిధులపై ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ పార్లమెంటులో అడిగిన ప్రశ్నకు పర్యాటక శాఖ మంత్రిత్వ శాఖ కేంద్ర మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్ లిఖిత పూర్వకంగా సమాధానం ఇచ్చారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న స్వదేశ్ దర్శన్ పథకం కింద గడిచిన పదేళ్లలో కాకినాడ హోప్ ఐలాండ్, కోరింగా వన్యప్రాణుల అభయారణ్యం, పాసర్లపూడి, అదూరు, ఎస్. యానం, కోటిపల్లికి రూ. 67.83 కోట్లు, నెల్లూరు పులికాట్ సరస్సు, ఉబ్బలమడుగు వాటర్ ఫాల్స్, నేలపట్టు, కొత్త కోడూరు, మైపాడు, ఇస్కపల్లి రామతీర్థంకు రూ. 49.55 కోట్లు, శాలిహుండం, బావికొండ, బొజ్జనకొండ, అమరావతికి రూ. 35.24 కోట్లు, స్వదేశ్ దర్శన్ 2.0 పథకం కింద బొర్రా గుహలకు రూ. 29.87 కోట్లు, ప్రసాద్ పథకం కింద అమరావతిలో యాత్రికుల సౌకర్యాల అభివృద్ధి నిమిత్తం రూ. 27.77 కోట్లు, శ్రీశైలం ఆలయం అభివృద్ధికి రూ. 43.08 కోట్లు, శ్రీ వరాహ లక్ష్మీనరసింహస్వామి ఆలయం అభివృద్ధికి రూ. 54.04 కోట్లు, అన్నవరంలో పర్యాటక మౌలిక సదుపాయాల కల్పనకు రూ. 25.33 కోట్లు, విశాఖపట్నం వాడరేవు ఔటర్ హార్బర్ లోని ఛానల్ డెత్ ప్రాంతంలో క్రూఈజ్, కోస్టల్ కార్గో టెర్మినల్ నిర్మాణానికి రూ. 38.50 కోట్లు చొప్పున మొత్తం రూ. 371.21 కోట్లు మంజూరు చేసినట్లు మంత్రి బదులిచ్చారు. ఆంధ్రప్రదేశ్ లో పర్యాటక, ఆధ్యాత్మిక ప్రదేశాలుగా శ్రీశైలంలోని మల్లికార్జున స్వామి, భ్రమరాంబ దేవి ఆలయం, శ్రీశైలం వన్యప్రాణుల అభయారణ్యం, అమరావతి పరిధిలోని చందవరం బౌద్ధ క్షేత్రం, అమరేశ్వర, కనకదుర్గ ఆలయం, నాగార్జునకొండ, ఉండవల్లి గుహలను గుర్తించామని, వీటి అభివృద్ధికి పర్యాటక మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో అమలు చేస్తున్న స్వదేశ్ దర్శన్, తీర్థయాత్రల పునరుజ్జీవనం, ఆధ్యాత్మిక వారసత్వ వృద్ధి జాతీయ మిషన్ (ప్రసాద్) వంటి పథకాల ద్వారా పర్యాటక మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నట్లు కేంద్ర మంత్రి తెలిపారు. పర్యాటక మంత్రిత్వ శాఖ స్వదేశ్ దర్శన్ పథకాన్ని స్వదేశ్ దర్శన్ 2.0 (ఎస్.డి 2.0)గా పునరుద్ధరించి, పర్యాటక, ఆధ్యాత్మిక ప్రాంతాలను అభివృద్ధే లక్ష్యంగా నిర్దేశించుకున్నట్లు కేంద్ర మంత్రి సమాధానం ఇచ్చారు.

## వేడంగిపాలెం వృద్ధాశ్రమంలో వినోద్ వర్మ పుట్టినరోజు వేడుకలు



పోడూరు, ఫిబ్రవరి-05, ప్రభాతవార్త: పోడూరు మండలం వేడంగిపాలెం గ్రామంలోని విశ్వమాన వేదిక వృద్ధాశ్రమంలో జిల్లా భారతీయ జనతా యువ మోర్చా (బీజేవైఎం) అధ్యక్షులు కలిదిండి వినోద్ కుమార్ వర్మ పుట్టినరోజు వేడుకలు బీజేవైఎం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా వృద్ధాశ్రమంలోని 200 మంది వృద్ధులకు రెండు పూటలా అన్నదానం కు ఏర్పాటు చేయడంతో పాటు వినోద్ వర్మ పుట్టినరోజు కేకు ను వృద్ధుల సమక్షంలో కట్ చేసి వారి ఆశీర్వాదాలు తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి గవర పవన్ నాయుడు, సెక్రటరీలు గోవర్ధన్, గోపాలకృష్ణ, ఉపాధ్యక్షులు సాయి, వెంకటకృష్ణ, జక్కంపూడి కుమార్, ఆకుల లీలా కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## భీమవరంలో మదర్ నెస్ ఆసుపత్రి వైద్య సేవలకు 7 న శ్రీకారం



భీమవరం టౌన్ ఫిబ్రవరి 5 ప్రభాతవార్త :ఆధునిక వైద్యం గ్రామీణుల కు సైతం అందుబాటులో కి తీసుకొని రావాలని మదర్ నెస్ ఆసుపత్రి భీమవరం లో ప్రారంభం చేస్తున్నామని మదర్ నెస్ ఫౌండర్ అండ్ డైరెక్టర్ మరియు శిశువు మరియు చిన్న పిల్లల వ్యాదుల సీనియర్ వైద్య నిపుణులు డాక్టర్ వి.వంశీశివరామరాజు వెల్లడించారు. పాత్రికేయుల సమావేశంలో మదర్ నెస్ ఆసుపత్రి ద్వారా అందించే వైద్య సేవలు వివరాలను వివరించారు. ఈ నెల 7వ తేదీ న ప్రారంభం కానుందని వెల్లడించారు. పాత్రికేయుల సమావేశంలో సీనియర్ కన్సల్టెంట్ డాక్టర్ పివి చైతన్య వర్మ,కోఫౌండర్ & డైరెక్టర్ రేడియాలజీ డాక్టర్ వి.దుర్గామౌనిక, గైనకాలజిస్ట్ డాక్టర్ శ్రీ మాధురీ బట్టు, కో ఫౌండర్ & డైరెక్టర్ డాక్టర్ పి వంశీ కృష్ణం రాజు, డాక్టర్ పంచల సందీప్ డాక్టర్ గోకుల్ నాథ్, తదితరులు మాట్లాడారు

## ఘనంగా-ఈసీసీ-ఈ-డే




పెనుమంట్ర, ఫిబ్రవరి-05, ప్రభాతవార్త: మండలంలోని మార్టేరు అంగన్వాడీ కేంద్రాలు-05,06లలో ఈసీసీఈ-డే (ఎర్లీ చైల్డ్ హుడ్ కేర్ అండ్ ఎడ్యుకేషన్-డే) మరియు సి.బి ఈవెంట్స్ బుధవారం జరిగాయి. ఈ సందర్భంగా పిల్లలకు, తల్లులకు గల అవసరాలు, ప్రీ-స్కూల్ యాక్టివిటీస్, గర్భిణీలకు బాలింతలకు పౌష్టికాహారం అవశ్యకత గురించి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ సూపర్వైజర్లు టీ పోశమ్మ, అంగన్వాడి టీచర్ సుధారాణి, రామలక్ష్మి దుర్గాదేవి, తల్లులు, గర్భిణీలు తదితరులు పాల్గొన్నారు.

## యువత క్రిడల్లో రానించాలి :కలెక్టర్



భీమవరం ఫిబ్రవరి 5 ప్రభాతవార్త యువత క్రీడలలో రాణించి జిల్లాకు కీర్తి ప్రతిష్టలు తీసుకురావాలని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి అన్నారు. జనవరి 27 నుంచి 30వ వరకు రాజస్థాన్ రాష్ట్రం జైపూర్ లో నిర్వహించిన ఎస్.బి.కె.ఎఫ్ 11వ జాతీయ ఆటల పోటీలలో షటిల్ బ్యాడ్మింటన్ విభాగంలో పశ్చిమగోదావరి జిల్లా భీమవరం మండలం గూట్లపాడు గ్రామానికి చెందిన రామాయణం దుర్గారావు గోల్డ్, కాంస్య మెడల్స్ ను సాధించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టరేట్ ఛాంబర్ నందు జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి ని రామాయణం దుర్గారావు కలిసి షటిల్ బ్యాడ్మింటన్ లో డబుల్స్ విభాగంలో స్వర్ణం, సింగిల్స్ లో కాంస్య పతకాలు గెలుపొందిన వివరాలను వివరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రామాయణం దుర్గారావును అభినందిస్తూ, భవిష్యత్తులో మరిన్ని పతకాలను గెలిచి జిల్లాకు మంచి పేరు తేవాలని ఆకాంక్షించారు. దుర్గారావును స్ఫూర్తిగా తీసుకుని జిల్లాలోని యువత క్రీడలలో రాణించి దేశంలోనే జిల్లాను ముందంజలో ఉంచి కీర్తి ప్రతిష్టలు తీసుకురావాలని అన్నారు. ఈ సందర్భంలో దుర్గారావు తల్లిదండ్రులు రామాయణం పల్లారావు, సాయి లక్ష్మి ఉన్నారు.

## మాజీ ఎమ్మెల్యే బాలరాజుకు కారుమూరి పరామర్శ



తణుకు, ఫిబ్రవరి 5(ప్రభాత వార్త): పోలవరం మాజీ ఎమ్మెల్యే తెల్లం బాలరాజు కుటుంబ సభ్యులను మాజీ మంత్రి కారుమూరి వెంకటనాగేశ్వరరావు బుధవారం పరామర్శించారు. ఇటీవల బాలరాజు తల్లి మలమ్మ మృతి చెందిన విషయాన్ని తెలుసుకున్న ఆయన బాలరాజు నివాసానికి వెళ్లి మల్లమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. బాలరాజు కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి కారుమూరి వెంట పలువురు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## భగవద్గిత పుస్తకాలు పంపిణి .



అత్తిలి - ఫిబ్రవరి 5 ( ప్రభాత వార్త ):అత్తిలి వాగ్దేవి స్కూల్లో పేరవరం శ్రీ గీతాశ్రమం పీఠాధిపతి సత్యానంద గిరి స్వామీజీ చిన్నారులందరికీ భగవద్గీతలు అందజేశారు. భగవద్గీత గురించి అమృత వాక్యాలను చిన్నారులకు తెలియజేశారు. వాగ్దేవి స్కూల్స్ అధినేత బండి అయ్యప్ప స్వామి చిన్నారులకు ఎంతో భక్తి శ్రద్ధలతో భగవద్గీత చిన్నారులకు నేర్పిస్తున్నారు. 130 శతశ్లోక యువ గీత భగవద్గీతలు శ్రీ హనుమాన్ శక్తి జాగరణ సమితికి బహుమతి గా అందజేశారు. శక్తి జాగరణ సమితి ప్రతినిధి వాడపల్లి సూర్య తేజ తదితరులు పాల్గొన్నారు.

## పౌర పంపిణి దుకాణాలు , వాహనాలు తనిఖీ.



అత్తిలి - ఫిబ్రవరి 5 ( ప్రభాత వార్త ): అత్తిలి మండలం వ రి ఘె డు గ్రామం లో పౌర పంపిణి దుకాణాలు , 22, 23 దుకాణాలను , నిత్యవసర వస్తువుల పంపిణి వాహనాలను తహసీల్దార్ దశిక వంశీ ఆకస్మికంగా తనిఖీ చేసారు. దుకాణాల్లో స్టాక్ రిజిస్టర్ ప్రకారం బియ్యం ను తనిఖీ చేసారు. ఇంటింటా సరఫరా చేసే ఎండియు వాహనాలను తనిఖీ చేసి సక్రమంగా పంపిణి జరుగుతున్నది లేనిది లబ్దిదారులను అడిగి తెలుసుకున్నారు. తహసీల్దార్ వెంట రెవిన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## లేబర్ కోడ్స్ రద్దు చేయాలని సిపిఎం ర్యాలీ




పెనుమంట్ర, ఫిబ్రవరి-05, ప్రభాతవార్త: పెనుమంట్ర మండలం సిఐటియు కమిటీ ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన కార్మిక వ్యతిరేక లేబర్ కోడ్స్ రద్దు చేయాలని కోరుతూ చిన్న వంతన నుండి బ్రాహ్మణ చెరువు సెంటర్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శ వర్గ సభ్యులు కేతా గోపాలన్ మాట్లాడుతూ నరేంద్ర మోడీ అధికారంలోకి వచ్చిన తర్వాత పాత కార్మిక చట్టాలు రద్దుచేసి నాలుగు లేబర్ కోడ్స్ తీసుకురావడం అన్యాయం అని అన్నారు. ఎన్నో త్యాగాలు చేసి సాధించుకున్న చట్టాలను సంపన్న వర్గాలు ప్రయోజనాల కోసం కార్మికులు పొట్ట కొట్టడం చాలా దుర్మార్గమని అన్నారు. కనుక కొత్త లేబర్ కోడ్స్ రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు కాటికి వెంకటేష్, సీహెచ్ అప్పారావు, మాదాసు లక్ష్మణరావు, గంటి ఆంజనేయులు, శ్రీరామచంద్రమూర్తి, రేజర్ల భాస్కరరావు, బి ఏడుకొండలు, కోట శీను, మాదాసు లక్ష్మణరావు, కె రామకృష్ణ, సరళ రాజు తదితరులు పాల్గొన్నారు.

## కన్నాపురం రేంజ్ అధికారికి వినతి పత్రం అందజేసిన వర్జినియ పొగాకు రైతులు



కొయ్యలగూడెం ప్రభాతవార్త ఫిబ్రవరి 5 : గ్రామీణ ప్రాంతాలైన దిప్పకాయలపాడు ,మంగపతి దేవి పేట ,కన్నాపురం, బోడిగూడెం, కొయ్యలగూడెం గ్రామంలో పండించే పొగాకు పంటకు ఏజెన్సీ అటవీ ప్రాంతాలలో లభించే( బ్యాంబో) మూలకాల కర్ర కు విపరీతమైన డిమాండ్ ఉండడంతో వర్జినియ పొగాకు పండించే రైతులు అటవీ సంపదపై ఆధారపడుతున్నామని రైతులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా కన్నాపురం రేంజ్ అధికారి శివ రామ కృష్ణ ను బుధవారం మర్యాదపూర్వకంగా కలిసి సమస్యను తెలియజేశారు. శివరామకృష్ణ మాట్లాడుతూ రైతులకు అడవుల ప్రాధాన్యత, మరియు అడవి హక్కులపై అవగాహనను వివరించి లీతెలియజేశారు. రైతులకు ఎదురవుతున్న సమస్యను ఉన్నత అధికారుల దృష్టికి తీసుకువెళతానని రైతులు అవసరమైన మూలకాల కర్రను జంగారెడ్డిగూడెం ఆడితి డిపో వద్ద వేలం ద్వారా కొనుగోలు చేసుకునేలా అవకాశం కల్పిస్తామని రైతులకు తెలియజేశారు.

## హత్యయత్నానికి యత్నించిన వ్యక్తి పై కేసు నమోదు

టి. నర్సాపురం, ఫిబ్రవరి-05, ప్రభాతవార్త: హత్యాయత్నం కేసులో టి. నర్సాపురం పోలీసులు ఓ వ్యక్తిపై కేసు నమోదు చేశారు వివరాలు ఇలా ఉన్నాయి. టి నర్సాపురం పంచాయతీ చిన్న గురువాయిగూడెం గ్రామానికి చెందిన ఎలమర్తి వెంకటేశ్వరరావు తన చెల్లెలు వాణి గత 15 ఏళ్లుగా హైదరాబాదులో తన భర్తతో కలిసి నివాసం ఉంటుంది. నారాయణరెడ్డి అనే వ్యక్తితో ఆమెకు పరిచయం ఏర్పడింది. వారిద్దరి మధ్య ఆర్థిక లావాదేవీల విషయాల్లో మోసం చేసింది. అది తట్టుకోలేని నారాయణరెడ్డి తండ్రి కొద్ది రోజుల క్రితం ఆత్మహత్యకు పాల్పడ్డాడు . ఈ విషయంలో బాచుపల్లి పోలీస్ స్టేషన్ లో వాణి తో పాటు ఆమె ఇద్దరు అన్నలు, ఆమె కుమారుడుపై కేసు నమోదు అయింది. అయితే అతన్ని మోసం చేసిన విషయంలో వాణి సోదరుడు వెంకటేశ్వరరావు పాత్ర ఉందని అనుమానించిన నారాయణరెడ్డి అతని చంపేందుకు ప్రణాళిక సిద్ధం చేసుకున్నాడు.

## నరసాపురంలో జాతీయ సమైక్యత ఊరేగింపు









**ప్రభాతవార్త నరసాపురం :**

స్థానిక శ్రీ వైఎన్ కళాశాలలో మినిస్ట్రీ ఆఫ్ యూత్ అఫైర్స్ అండ్ స్పోర్ట్స్ మరియు ఎన్ఎస్ఎస్ సంయుక్త ఆధ్వర్యంలో జరుగుతున్న జాతీయ సమైక్యత శిబిరం లో మూడవ రోజైన ఈరోజు జాతీయ సమైక్యత ఊరేగింపును నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని నర్సాపురం రెవెన్యూ డివిజనల్ అధికారి దాసి రాజు జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ‘ వివిధ రాష్ట్రాల నుండి వచ్చిన విద్యార్థిని విద్యార్థులు తమ రాష్ట్రాల కట్టుబాట్లను, ఆచార వ్యవహారాలు, సాంప్రదాయాలను ప్రతిబింబిస్తూ ఈ ఊరేగింపును చేయడం, దీని ద్వారా ప్రజలలో ఇతర రాష్ట్రాల యొక్క కట్టుబాట్లను చూసే విధంగా ఉండడం చాలా ఆనందంగా ఉందని, ఎటువంటి ప్రతి రాష్ట్రంలోనూ పెడుతున్నట్టుగా డైరెక్టర్ రామకృష్ణ గారు చెప్పడం చాలా సంతోషంగా ఉందని, తెలుగు రాష్ట్రాలతో పాటుగా ఇతర రాష్ట్రాల వేషభాషలు ఏ విధంగా ఉంటాయో అనేదాన్ని నరసాపురం ప్రజలకు తెలియజేసే విధంగా ఊరేగింపు చేయడం చాలా బాగుందని’ అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల సెక్రటరీ కరస్పాండెంట్ డాక్టర్ చినిమల్ సత్యనారాయణ రావు, కోశాధికారి పోలిశెట్టి శ్రీ రఘు రామారావు, గవర్నమెంట్ బడి సభ్యులు గుడివాడ సాయి రాధాకృష్ణ, రెడ్డప్ప ధవేజి, కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ చింతపల్లి కనకారావు, డీన్ డాక్టర్ గంధం శ్రీరామకృష్ణ, ఎన్ఎస్ఎస్ ఆఫీసర్లు చింతా సోమేశ్వరి, ఎస్. యాకోబు, అధ్యాపకులు మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు



## యువతే చైతన్య గీతిక



ప్రభాతవార్త నరసాపురం : కేంద్ర యువజన విభాగం మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో నరసాపురం శ్రీ వైన్ కళాశాలలో ఏర్పాటుచేసిన జాతీయ సేవా శిబిరాన్ని శిబిరంలో బుధవారం కైకలూరు వైవిఎన్ఆర్ ప్రభుత్వ కళాశాల చరిత్ర అధ్యాపకులు డాక్టర్ ఎం. హరి ప్రసాద్ ముఖ్య ప్రసంగీకులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాతీయ సేవా సంస్థ యువత సాధికారత అనే అంశాన్ని వివరిస్తూ భారతదేశము అత్యంత బలమైన శక్తివంతమైన అత్యధిక యువశక్తి కలిగిన దేశం, యువతే దేశానికి వెన్నెముకని యువతే సాధికారత సాధించాలంటే ఎన్ఎస్ఎస్ శిక్షణ శిబిరాల్లో పాల్గొని తద్వారా చైతన్య పొందటం వలన అన్ని రకాల అభివృద్ధి సాధించడానికి యువత సంకల్పించుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. అంతేకాక యువత లక్ష్యాలను సాధించడంలో విద్యార్థి దశ నుంచే సేవాభావం అలవర్చుకోవాలని తద్వారా సమాజంలో ఉన్నటువంటి అనేక సామాజిక సమస్య లపై అవగాహన కలిగి ప్రజలను చైతన్య పరచాలని, చ ముఖ్యంగా రక్తదాన శిబిరాలు ఏర్పాటు చేయటం,ప్రకృతి వైపరీత్యాల సంభవించినప్పుడు వాటిని ఎదుర్కోవటం అదే విధంగా వైద్య శిబిరాల్లో స్వచ్ఛందంగా పాల్గొని అందరికీ సహాయ సహకారాలు అందించటం విపత్తుల సంభవించినప్పుడు వారందరూ కూడా ప్రజలకి అండదండగా వెన్నుదండగా ఉండాలని పిలుపునిచ్చారు నేటి సమాజంలో యువత ప్రకృతి పర్యాయ పర్యావరణ పరిరక్షణకు ప్రకృతి పర్యావరణ పరిరక్షణకు తను వంతు బాధ్యతగా ఉండి పర్యావరణ పరిరక్షణకు వారి వంతు కృషి చేయాలి. అదే కాకుండా యువతలో నైపుణ్యాభివృద్ధి గనుక పెరిగితే గనక అన్ని రంగాల్లో యువత అభివృద్ధి చెందటమే కాక గొప్ప పారిశ్రామికవేత్తలు అవటానికి తోడ్పడుతుందని ఆయన అన్నారు. ఎన్ఎస్ఎస్ లక్ష్యమైన కమ్యూనిటీ సర్వీస్ త్రు పర్సనాలిటీ డెవలప్మెంట్, వ్యక్తిత్వ వికాసానికి ఎన్ ఎస్ ఎస్ ఎంతగా తోడ్పడుతుందని ఆయన అన్నారు ఈ జాతీయ సమైక్యత శిబిరంలో పాల్గొన్న 12 రాష్ట్రాల నుంచి వచ్చినటువంటి అందరు ఎన్ ఎస్ ఎస్ విద్యార్థులు జాతీయ సమైక్యత భావాన్ని పెంపొందించుకోవాలని, భారతీయ సంస్కృతిలో ఉన్న లక్ష్యమైనటువంటి భిన్నత్వంలో ఏకత్వం సాధనకు నేటి యువత నడుంబింగించాలని ఆయన పిలుపునిచ్చారు.

## తణుకు మహిళా కళాశాలలో క్యాన్సర్‌పై అవగాహన



తణుకు, ఫిబ్రవరి 5(ప్రభాతవార్త): తణుకు ఎస్కేఎస్డీ మహిళా కళాశాలలో ప్రపంచ క్యాన్సర్ దినోత్సవాన్ని పురస్కరిచుకుని బుధవారం విద్యార్థులకు పలు రకాల క్యాన్సర్లపై అవగాహన సదస్సు నిర్వహించారు. మైక్రో బయాలజీ అధ్యాపకురాలు ఎ.హారిక పాల్గొని క్యాన్సర్ అనేది ప్రాణాంతక వ్యాధి అనీ, శరీరంలోని కణాలు నియంత్రణ కోల్పోయి, అస్తవ్యస్తంగా విభజన చెంది కణ సమూహాలను ఏర్పరచడం వల్ల క్యాన్సర్ సోకుతుందన్నారు. ఈ కణాల సమూహాలను ట్యూమర్ అని పిలుస్తారని అలాగే శరీరంలో ఏ భాగంలో అయినా సోకవచ్చన్నారు. జీవనశైలి, ఆహారపు అలవాట్లు కారణం కావచ్చనీ ఈ వ్యాధి పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ యు.లక్ష్మిసుందరిబాయి, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారులు కేవీ శ్యామలదేవి, సీహెచ్ రమేష్‌బాబు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఆరు హామీలు నెరవేరుస్తా ఎమ్మెల్సీ స్వతంత్ర అభ్యర్థి: హసన్ షరీఫ్



ఏలూరు టౌన్, ఫిబ్రవరి 05,ప్రభాత వార్త :పట్టభద్రులు తమ ఓటు తనకు వేసి గెలిపించాలని వారి సమస్యలు పరిష్కారానికి కృషి చేస్తానని హసన్ షరీఫ్ అన్నారు. ఉభయ గోదావరి జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ స్వాతంత్ర అభ్యర్థి హసన్ షరీఫ్ నేడు ఏలూరులో ప్రచారం నిర్వహించారు. ఏలూరు బార్ క్లబ్ నాయకులను, న్యాయవాదులను ప్రజలను కలిసి కరపత్రాలు పంచారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గోదావరి జిల్లాల్లో ఉన్న ప్రతి మండలంలో ఒక స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ ఏర్పాటు చేసి అందులో 10వ తరగతి నుండే శిక్షణ తరగతులను నిర్వహిస్తానని ,ప్రతి ప్రైవేటు ఉద్యోగికి కనీస వేతన చట్టం ప్రకారం కంపెనీలలో వేతనాలు ఇచ్చే విధానం తెచ్చి శ్రమ దోపిడిని అరికడతానని, ప్రైవేటు టీచర్లు, ప్రైవేటు ఉద్యోగుల మీద యాజమాన్యాలు సాగిస్తున్న నిరంకుశ విధానాలను అరికట్టడానికి కృషి చేస్తానని ,ప్రభుత్వ ఉద్యోగుల పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించడానికి CPS రద్దు కోసం కృషి చేస్తానని ,ప్రతీ అసెంబ్లీ నియోజకవర్గంలో ఉపాధి హామీ కేంద్రం ఏర్పాటు చేసి, యోగ్యత కలిగిన ప్రతి పట్టాదారునికి వడ్డీ లేకుండా రుణాలను అందించి ఉపాధి అవకాశాలు కల్పించేందుకు కృషి చేస్తానని ,అన్ని ప్రభుత్వ శాఖల్లో ఉన్న కాంట్రాక్టు ఉద్యోగులను రెగ్యులరైజ్తో పాటు సమానవేతనం అమలు చేయడానికి కృషి చేస్తానని ఆరు హామీల మేనిఫెస్టో వివరించారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు సుధాకర్, రమేష్, మధు, జయరాం,ఎంఎల్సీ ప్రచారకర్త ఏలూరు ఇన్చార్జి మహమ్మద్ ఇస్మాయిల్ షరీఫ్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీ అచ్చమ్మ పేరంటాలమ్మ తల్లి ఉత్సవాలను ప్రారంభించిన దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని



ఏలూరు రూరల్,ఫిబ్రవరి 5,ప్రభాత వార్త :రాష్ట్రంలోనే అత్యంత ప్రసిద్ధిగాంచిన కోరిన కోరికలు తీర్చే కల్పవల్లిగా సంతాన లక్ష్మిగా చల్లని తల్లిగా పేరుపొందిన దెందులూరు మండలం గాలాయగూడెం గ్రామ దేవత శ్రీ అచ్చమ్మ పేరంటాలమ్మ తల్లి తన నియోజకవర్గంలో ఉండడం తన పూర్వజన సుకృతంగా భావిస్తున్నానని దెందులూరు శాసనసభ్యులు చింతమనేని ప్రభాకర్ అన్నారు. దెందులూరు మండలం గాలాయగూడెంలోని శ్రీ అచ్చమ్మ పేరంటాలమ్మ తల్లి ఆలయావరణలో అమ్మవారి ఉత్సవాలను దెందులూరు మండలం తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మాగంటి నారాయణ ప్రసాద్ మిల్లు బాబు తో కలిసి ఉత్సవాలను ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు సంప్రదాయపద్ధంగా వేద పండితులైన పూర్ణకుంభంతో స్వాగతం పలికారు .అచ్చమ్మ పేరంటాలమ్మ తల్లికి దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులు పెద్ద ఎత్తున ఉత్సవాల్లో పాల్గొన్నారు

